**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 22 జూలై, 2020.**

## దళితులపై దాష్టీకం - ఖండన

తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలో దళిత యువకుడిని పోలీసులు కొట్టి శిరోముండనం చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. ఇటీవల రాష్ట్రంలో పలు జిల్లాల్లో దళిత బాలికలపై జరిగిన అత్యాచారాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీపంలోని సీతానగరం మండలం మునికూడలి ఇసుక రేవు వద్ద ఈ నెల 18వ తేదీ రాత్రి స్వల్ప ఘర్షణ – ఘటన, ఇరువర్గాల మధ్య వివాదం అయింది. గాయపడిన వ్యక్తికి మద్దతుగా బాధిత ఎస్సీ యువకుడు ఇనుగుమల్లి వరప్రసాద్ వెళ్లడాన్ని నేరంగా భావించిన పోలీసులు, ఎస్.ఐ. స్టేషన్‌లో చితకబాదడమేగాక ట్రిమ్మర్‌తో జుట్టూ, మీసాలు తీసి తీవ్ర అవమానానికి గురిచేశారు. ఈ పరిణామం వెనక స్థానిక పాలకవర్గ పార్టీ నేతలు ఉండడం గమనార్హం.

ఇటీవల చిత్తూరు, ప్రకాశం, అనంతపురం, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో దళిత, మైనారిటీ బాలికలపై అత్యాచార ఘటనలు వెలుగులోకొచ్చాయి. రాష్ట్ర స్థాయిలో ఎస్సీ, ఎస్టీల మీద జరిగే దౌర్జన్యాలను అరికట్టడానికి ఉద్దేశించిన మానిటరింగ్ సెల్ పనిలో లేదు. ఇలాగే మండల స్థాయిలోనూ, ఆర్డీవో స్థాయిలోనూ ఉన్నవి ఉనికిలో లేవు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఉన్న మానిటరింగ్ సెల్ సమీక్షలు జరగడం లేదు. దళితులమీద జరిగే దౌర్జన్యాలకు తగిన శిక్ష ఉంటుందన్న భావం రాష్ట్ర ప్రభుత్వం కల్పించలేకపోయిందిగనుకనే ఈ రోజు ఇవి పెచ్చుమీరిపోతున్నాయి. సీతానగరంలో ఎస్ఐ మీద చర్య తీసుకోవడమేగాదు, ఈ ఘటనకు కారణమైన అధికార పార్టీ నాయకులమీద కూడా చర్య తీసుకుంటేనే దళితులకు న్యాయం జరుగుతుందన్న విశ్వాసం కలుగుతుంది. కనుక రాష్ట్ర ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్‌ని పని చేయించేందుకు తగు చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ కమీషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించి దౌర్జన్యాల నివారణకు చర్యలు చేపట్టాలని, జస్టిస్ పున్నయ్య కమీషన్ సిఫార్సులను అమలు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని పకడ్బందీగా అమలు జరపడానికి స్వయంగా ముఖ్యమంత్రి ఆధ్వర్యంలోనే 6 నెలలకొకసారి పరిస్థితిని సమీక్షించాలి, అలాగే మంత్రి అధ్యక్షతన 3 నెలలకొకసారి జరగాలి. ఇవేవీ జరగకపోవడంతో పెత్తందార్ల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయి. కనుక వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీటి అమలుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం.

**(వెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి